www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 2 ఏప్రిల్ 2024



స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

కడప అర్బన్ : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి సోమవారం నగరంలోని వన్ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు డిఎస్పి ఎం.డి షరీఫ్ ఆధ్వర్యంలో కంది పాలెం, ఎర్రముక్క పల్లి, హౌసింగ్ బోర్డ్ కాలనీ, రాజీవ్ మార్గ్ ప్రధాన రహదారుల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కడప వన్ టౌన్ సిఐ భాస్కర్ రెడ్డి, ఎస్ఐ రంగ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

కడప పార్లమెంట్ బరిలో షర్మిల?

- సొంత జిల్లాలో పట్టు నిరూపణకు యత్నం
- అసెంబ్లీలకు బలమైన అభ్యర్థుల అన్వేషణ
- షర్మిలను కలిసిన ఓ మాజీ ఎమ్మెల్యే
- నేడు జిల్లాకు షర్మిల రాక?
- రాజంపేట పార్లమెంట్‌కు నజీర్‌అహ్మద్

కాంగ్రెస్ ఎన్నికల రేస్‌లో నిలిచేందుకు పావులు కదుపుతోంది. పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల కడప పార్లమెంట్‌కు పోటీ చేయనున్నట్లు వస్తున్న వార్తలు అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. జిల్లాలోని కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ అసెంబ్లీ బరిలో బలమైన అభ్యర్థులను బరిలో నిలపడంపై దృష్టి సారించింది. నెల రోజుల కిందటి నుంచి జిల్లాలోని ఏడు అసెంబ్లీల నుంచి ఆశావహుల దరఖాస్తులను స్వీకరించింది. గట్టి పట్టు కలిగిన అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో నిమగ్నమైంది. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అమీర్ ఫంక్షన్ ప్యాలెస్‌లో ముస్లిమ్ సోదరులకు ఇఫ్తార్ విందుకు ఏర్పాట్లు చేస్తోంది. వైసిపి, టిడిపి అసంతృప్తులు, సీట్లు దక్కని ఆశావహులు, కాంగ్రెస్ సీనియర్లు సహా ఆశావహులతో సంప్రదింపులు జరపనున్నట్లు తెలుస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/ రాయచోటి

జిల్లా రాజకీయాలపై వైసిపి గట్టి పట్టు సాధించింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మరణానంతరం జరిగిన ప్రతి ఎన్నికల్లో ఆస్పష్టమైన ఆధిపత్యాన్ని సాధిస్తూ వస్తోంది. వైసిపి ఆవిర్భావం నుంచి ప్రతిపక్ష టిడిపి ఎదురు దెబ్బలు తప్పడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో పిసిసి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల కడప పార్లమెంట్ బరిలో నిలవడం ఆసక్తిని కలిగిస్తోంది. సొంత జిల్లాలో పట్టు సాధించడానికి అవసరమైన ఓట్లు, సీట్లు సాధించడంపై దృష్టి సారించింది. దీనిపై ఆధారపడి ఆమె రాజకీయ భవితవ్యం ఆధారపడి ఉం టుందని చెప్పవచ్చు. జిల్లాలోని కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ నియోజకవర్గాల్లో ప్రాబల్యం కలిగిన నాయక గణాన్ని అన్వేషిస్తోంది. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల బరిలో బలమైన అభ్యర్థులను నిలిపి ఆశావహమైన ఓట్లు, సీట్లు సాధిస్తే భవిష్యత్ అధికార, ప్రతిపక్ష పార్టీలకు ప్రమాదకర సంకే తాలు ఇచ్చినట్లు అవుతుంద నడంలో సందేహం లేదు. జిల్లాలో అధికార, ప్రతిపక్ష పార్టీలు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానా లకు అభ్యర్థులను ప్రకటించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ సైతం అభ్యర్థుల ప్రక టన కసరత్తు వేగవంతం చేసింది. నేడో, రేపో అభ్యర్థుల జాబితాను విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. కడప పార్లమెంట్‌కు షర్మిల, రాజంపేట పార్లమెంట్‌కు మాజీ డిసిసి అధ్యక్షులు నజీర్ అహ్మద్ పేరు దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది.

వైఎస్ షర్మిల పిసిసి బాధ్యతలు చేపట్టిన వెంటనే కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి సారించింది. ఇప్పటికే జిల్లాలో రెండు దఫాలు పర్యటించారు. ప్రతి పర్యటనలో ఆశించిన స్పందన లభించింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కడప పార్లమెంట్‌కు ఆమె పోటీ చేయనున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో పార్టీని మరింత బలపేతం చేయడంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, సీనియర్ నాయకులతో సంప్రదింపులు చేసింది.



వై.ఎస్. షర్మిల



నజీర్ అహ్మద్

మాజీ మంత్రులు డిఎల్, అహ్మదుల్లాలను కలిసిన సంగతి తెలిసిందే. వీరితోపాటు టిడిపి, వైసిపిలో టికెట్లు దక్కని నాయకులపై దృష్టి సారించే అవకాశం కనిపిస్తోంది. మంగళవారం సాయంత్రం అమీర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ విందుకు వచ్చినప్పుడు సంప్రదింపులు వేగవంతం చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నజీర్ అహ్మద్?

రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడపకు చెందిన షేక్ నజీర్ అహ్మద్‌ను సోమవారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఈయన గతంలో 2019 సంవత్సరంలో కడప అసెంబ్లీ నుంచి పోటీ చేశారు. గతంలో కడప ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఇప్పటికే వైసిపి నుంచి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, బిజెపి నుంచి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పోటీలో ఉన్నారు. దీంతో జిల్లాలో అన్ని పార్టీలు ఎంపీ అభ్యర్థులను ఖరారు చేసింది. ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, మహా కూటమి ఎంపీ అభ్యర్థులు ప్రచారం మొదలుపెట్టారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల ఎంపిక చేయడంతో పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

విచ్చలవిడిగా నీటి వ్యాపారం

- జిల్లా కేంద్రమైనా నీరు కొనాల్సిందే
- అదుపులో లేని ధరలు
- ఇబ్బందుల్లో పట్టణ ప్రజలు



ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి జిల్లా కేంద్రమైనా కొన్నేళ్ల నుంచి ప్రజలు తాగునీ కోసం పడరాని పాట్లు పడుతున్నారు. వేసవి వచ్చిందంటే తాగునీటి కోసం ఇబ్బం దులు తప్పడం లేదు. డబ్బులు పెట్టి నీరు కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. మున్సిపల్ పరిధిలో 34 వార్డులున్నాయి. మినరల్ వాటర్ ప్లాంట్లు దాదాపు 42 ఉన్నాయి. ఇందులో ఏ ఒక్క ప్లాంట్‌కూ అనుమతులు లేవు. పట్టణంలో 25 వేల గృహాలు, లక్షకు పైగా జనాభా ఉన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేసినా తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. నీటి సమస్యపై శాశ్వత పరిష్కారం ఆలోచించే ప్రజా ప్రతినిధి కానీ, అధికారులు కానీ లేరని పలువురు విమర్శిస్తున్నారు. పట్టణ ప్రజల అవసరాల కోసం వెలిగల్లు ప్రాజెక్టు నుంచి గతంలో నాలుగు, ఐదు రోజులకు ఒక్కసారి నీటిని సరఫరా చేశారు. ప్రస్తుతం ఏడు, ఎనమిది రోజులకు ఒక్కసారి సరఫరా చేస్తున్నారు. అదీ ఒక గంట మాత్రమే వదలడంతో అవి చాలక పోవడంతో వాటర్ ప్లాంట్లను ఆశ్రయిస్తున్నారు. నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతూ సచివాల యాల వద్ద సంబంధిత అధికారులకు విన్నవించుకుంటూ నిరసనలు చేపడుతున్నారు. వచ్చే నీటిని గంటపాటు కాకుండా మరికొంత సమయం ఎక్కువగా వచ్చేలా చూడాలంటూ వేడుకుంటున్నారు. అది కూడా ఏ సమయంలో వదులుతారో తెలియని పరిస్థితి. నీటిని ఒకే సమయంలో వదలాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. దాదాపు 30 సంవత్సరాల నుంచి రాయచోటి ప్రాంతంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. పార్టీలు న్నికల ముందు తాగునీటి సమస్యపై హామీలిచ్చి ఓట్లు దండుకుని గద్దెనెక్కిన తరువాత ఆ సమస్యను గాలికి వదిలేస్తున్నారు. ప్రస్తుతం 20 లీటర్ల క్యాన్ రూ.15, 25 లీటర్ల క్యాన్ రూ. 20, బిందె రూ.15, కూల్ వాటర్ క్యాన్ రూ.40 చొప్పున నీటి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా రాయచోటిలో కొనసాగుతుంది. మినరల్ వాటర్‌ను చిన్నచిన్న వాహనాల్లో స్టీల్ డ్రములతో ఉంచుకుని వీధుల్లో తిరుగుతూ విక్రయిస్తున్నారు. ఉదయం నిద్ర లేచిన వెంటనే తాగునీటి కోసం ప్రజలు ఎదురు చూస్తుంటారు. ఉద్యోగాలకు వెళ్లేవారు, వ్యాపారాలు చేసుకునేవారు, కూలీలు చేసుకునేవారు తప్పని సరిగా నీటిని కొనుగోలు చేసి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి రాయచోటి ప్రాంతంలో నెలకొంది. గతంలో రూపాయి ఇచ్చి తాగునీటి ప్యాకెట్లను కొని తాగేవారు. ప్రస్తుతం ప్లాస్టిక్ నిషేధించడంతో రైతులు, వ్యాపారులు బయట ప్రాంతాల నుంచి వచ్చి దాహార్తిని తీర్చుకోవాలంటే రూ.పది పెట్టి తప్ప నిసరిగా అర లీటర్లు బాటిల్ కొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవి వచ్చిందంటే తాగునీటి సమస్య ఈ ప్రాంతంలో తీవ్రంగా ఉంటుంది. గతంలో తాగునీటి సమస్య ఉన్నప్పుడు స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు ట్యాంకర్లతో వీటిని సరఫరా చేసేవారు. ప్రస్తుతం గుక్కెడు నీరు ఉచితంగా ఇచ్చే పరిస్థితి పట్టణంలో ఎక్కడ కనిపించడం లేదు.



వాహనం ద్వారా నీటిని సరఫరా చేస్తున్న వ్యాపారులు


జిల్లాగా ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నా...

రాయచోటి జిల్లాగా ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ మౌలిక వసతులు లేకపోవడం గమనార్హం. దీనికి తోడు రాయచోటిలో నీటి వ్యాపారం మరింత ఊప ందుకుంది. మున్సిపల్ అధికారులు అనుమతులు లేని మినరల్ వాటర్ ప్లాంట్లపై శ్రద్ధ తీసుకోక పోవడంలో అంతర్యం ఏమిటి అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇష్టారాజ్యంగా నీటి వ్యాపారం జరుగుతున్నా ఏ ఒక్క అధికారి కూడా ప్లాంట్ వద్దకు వెళ్లి సక్రమంగా మినరల్స్ నీటిని శుద్ధి జరుగుతుందా, లేదా అని గమనించిన పాపాన పోలేదు. కొందరు ఏకంగా మినరల్ వాటర్ పేరు చెప్పి బోర్ల వద్ద నీటిని నింపుకొని ఆ నీటిని ప్రజలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినప్పటికీ ప్రజలు మినరల్ వాటర్ అని నమ్మి వారిచ్చే నీటిని కొని తాగుతున్నప్పటికీ కొందరు అనారోగ్యాల గురవుతున్నట్లు సమాచారం.

33వ వార్డులో పైపు లైనే లేదు..

మున్సిపల్ పరిధిలో 33వ వార్డులో ఇప్పటి వరకు వెలిగల్లు ప్రాజెక్ట్‌కు సంబంధించిన పైపు లైన్‌కు ఇప్పటి వరకు సరఫరా అందించక పోవడం శోచనీయం. ఈ వార్డులో ఇందిరమ్మ కాలనీలో 450, గొల్లపల్లి 250, ఎగువ అబ్బవరంలో 80 కుటుంబాలు నివాసం ఉన్నారు. తాము మున్సిపాల్టీకి సంబంధించిన అన్ని పనులు కడుతున్నామని, కానీ తమ ఇంటి దగ్గరికి వెలిగల్లు నీరు ఇంతవరకు సరఫరా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం లో ఎక్కువగా కూలీ చేసుకునేవారే ఉన్నారు. రోజూ డబ్బులు పెట్టి తాగునీరు కొనాలంటే ఇబ్బంది పడుతున్నారు. నాయకులు కానీ, అధికారులు కానీ, ఏ ఒక్కరూ ఆలోచించిన పాపాన పోలేదు. ఇప్పటికైనా తాగునీటి ధరలకు నియంత్రణ చేసి, అనుమతులు లేని వాటర్ ప్లాంటు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

తాగునీటి ధరలను నియంత్రించాలి..



శుద్ధి చేసిన వాటర్ ప్లాంట్‌లో నీటి ధరలను మున్సిపల్ అధికారులు వెంటనే నియంత్రించాలి. వెలిగల్లు నీటి సరఫరా చేయకముందే ముందే ప్రజలకు చేరువ చేయాలి. నిత్యం ఉపయోగించే వెలిగల్లు నీటిని రెండు రోజులకు ఒకసారి వదలాలి.

-డి.సి.వెంకటయ్య, స్థానికుడు, ఇందిరమ్మ కాలనీ, రాయచోటి.

మా దృష్టికి రాలేదు..



మున్సిపాలిటిలో నేను ఈ మధ్యకాలంలోనే కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నాను. వాటర్ ప్లాంట్ అన్ని పరిశీలించి సక్రమంగా శుద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటాం. వాటర్ ప్లాంట్ ద్వారా తాగునీటిని అధికరేట్లకు సరఫరా చేస్తున్నారని ప్రజలు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటాం. త్వరలో పట్టణంలోని అన్ని ప్లాంట్‌ను పరిశీలిస్తాం.

- వాసు బాబు, మున్సిపల్ కమిషనర్, రాయచోటి

'పది' మూల్యాంకనం ప్రారంభం

- తనిఖీ చేసిన పరిశీలకులు

ప్రజాశక్తి - కడప అర్బన్



మూల్యాంకనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

స్పాట్ వేల్యూషన్‌లో అలసత్వం తగదని, జవాబు పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మార్కులు వేయాలని, ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకుని మూల్యాంకనం చేయాలని పదవ తరగతి పరీక్షల అబ్జర్వర్ మార్తాలా వెంకట కృష్ణారెడ్డి ఆదేశించారు. సోమవారం నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ లో ప్రారంభమైన స్పాట్ వాల్యూషన్ కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి మారెడ్డి అనురాధతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన పరీక్ష పత్రాలను రోజూ సబ్జెక్టు వారిగా మార్కులు ఇచ్చే ముందు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ అన్ని విభాగాలకు చెందిన సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు జిల్లా విద్యాశాఖ అధికారిని పర్యవేక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు, ఎగ్జామినేషన్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

చెన్నూరు : నవరత్నాల రూపకర్త, సంక్షేమ , అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని, కమలాపురం శాసనసభ్యులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తనయుడు, చింతకొమ్మదిన్నె జడ్‌పిటిసి నరేన్ రామాంజనేయులురెడ్డి అన్నారు. సోమవారం మండల వ్యాప్తంగా వైసిపి ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉప్పరపల్లె గ్రామపంచాయతీలోని నరసారెడ్డిపల్లె, దుగ్గనపల్లె గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఆయన ఇంటింటికి వెళ్లి కుటుంబానికి జరిగిన మేలును వివరించారు. కమలాపురం ఎమ్మెల్యేను, ఎంపీ అవినాష్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు, కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, గాజులపల్లె సంపూర్ణ రెడ్డి ,ఎర్ర సాని రాజగోపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కొండారెడ్డి, ఓబులరెడ్డి, పుల్లారెడ్డి, రమణారెడ్డి, వీరారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, సాయి రెడ్డి, నవనీశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రఘు, నాగేంద్ర రెడ్డి, వైఎస్ఆర్సిపి ఎంపీపీ సురేష్ బాబు, జి ఎన్ భాస్కర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో 'పవన్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కడప అర్బన్

బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో పవన్ కానెప్ట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని కరాటే కోచ్ ఎం.విజయ్, కోచ్ వి.నరేంద్ర పేర్కొన్నారు. 3 గంటలపాటు గ్రీన్ బెల్ట్ శిక్షణ ఇచ్చారు. ఫైన్ ఆరెంజ్ బెల్ట్ ప్రమోషన్‌లో ఎస్.సఫాన్, పి.జయకార్తీక్ రెడ్డి, ఎం.నయనిక, పి.వర్షిత, ఫాతిమ, ఉమె మనహ, యశ్వంత్‌కుమార్, రైహాన్ బేగ్, అఫ్సాన్, రేవంత్ కుమార్ స్వామి, దుర్గా హర్షవర్ధన్, రాఘవ మహీధర్, బి.సంతోష్, ఎస్.ఎం.డి.కైఫ్, ఎం.నంద మురళి ఉత్తీర్ణత అయ్యారని పేర్కొన్నారు. గ్రీన్ బెల్ట్-2 ప్రమోషన్‌లో కె.రాజ్యలక్ష్మి, బి.మురసిర్, వై.సులైమాన్, బి.మహీదర్, పి.ఖిజర్, ఎం.చైతన్య కుమార్, జి.కులాయబాష, జి.రోహన్, వి.విగ్నేష్ ప్రమోట్ అయ్యారని తెలిపారు. పవన్ స్కూల్ అధినేత లెక్కల జోగిరామిరెడ్డి మాట్లాడుతూ 8 నెలలు కోచింగ్ తీసుకుని వివిధ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని గోల్డ్, సిల్వర్,బ్రాంచ్ మెడల్ సాధించి అటు స్కూల్‌కు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన విద్యార్థులను అభినందించారు. కరాటే వికృత క్రీడ కాదని పేర్కొన్నారు. ఇది ఆత్మరక్షణకు ఎంతోగానో ఉపయోగ పడే ఒక మంచి ఆయుధమని తెలిపారు. విద్యార్థులను అభినందించారు.



క్రీడాకారులతో పవన్ స్కూల్ అధినేత లెక్కల జోగిరామిరెడ్డి

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

కడప అర్బన్ : 2018 గ్రూప్ వన్ ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా ఎపిపిఎస్‌సి చైర్మన్ గౌతమ్ సవాంగ్, సెక్రటరీ ఆంజనేయులు, వారికి అండగా ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి పై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియావుద్దీన్, నగర అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హమీద్, నగర అధ్యక్షుడు అనిల్ డిమాండ్ చేశారు. సోమవారం వారు కడప ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తిరుమలేష్, జియావుద్దీన్ మాట్లాడుతూ గత తెలుగుదేశం హయాంలో 2018, డిసెంబర్‌లో 162 పోస్టులతో గ్రూప్ 1 నోటిఫికేషన్‌ను విడుదల చేయగా 2019, మేలో పరీక్ష నిర్వహించారు. నోటిఫికేషన్లు మాన్యువల్ మూల్యాంకన పద్ధతిలో జరుగుతుందని తెలిపి తారుమారు చేయడానికి అనుకూలమైన డిజిటల్ మూల్యాంకనం పద్ధతిలో నిర్వహించి దాదాపు 49 వేల ఒఎంఆర్ షీట్లను మార్చి అంగట్లో సరుకులు అమ్మినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం 162 గ్రూప్ -1 ఉద్యోగాలను కోట్ల రూపాయలకు అమ్ముకుందని మండిపడ్డారు. ఎంతోమంది అర్హులైన అభ్యర్థుల జీవితాలను నాశనం చేసిన ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపించాలని వైసిపికి రాష్ట్రంలోని నిరుద్యోగులు, యువత, విద్యార్థులు, విజ్ఞానవంతులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు లోకేష్, విశ్వనాథ్, మహేష్, శీను తెలుగు యువత నాయకులు చక్రి, భక్త విజయ పాల్గొన్నారు.

వైభవంగా జ్యోతి ఉత్సవాలు

ప్రజాశక్తి-కడప

నగరంలోని శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటల నుంచి శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నుంచి ఊరేగింపుగా బిందు సేవకు పూసల వీధి బోరు దగ్గరికి వచ్చారు. కళాశాలు ధరించిన భక్తులు ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. ఆదివారం రాత్రి 11:00 గంటలకు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జ్యోతిని ఆలయ అధ్యక్షులు కళ్యా సుధాకర్, రెండవ జ్యోతిని కొరముట్ల సుబ్బరాయుడు వెలిగించారు. 16 జ్యోతులతో మేళ తాళాలతో, బాణసంచా కాలుస్తూ, ఊరేగింపుగా, ఆలయ పురవీధులలో ప్రజలకు భక్తులకు కనువిందుగా చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఇడెం మల్లికార్జున, రెబ్బ హరిబాబు, పల్లా నరసింహారావు, ఇడెం సురేంద్ర, పల్లా వెంకటసుబ్బయ్య, టేకూరి సుదర్శన్, పల్లా చంద్రశేఖర్, పల్లా జగన్, వెలిగండ్ల లక్ష్మయ్య, మోతుకూరి సుబ్బరాయుడు, గోవిందు వెంకటరమణ, వెలిగండ్ల వెంకట సుబ్బరాయుడు, వెలిగండ్ల సుబ్బయ్య, టేకూరి పుష్పాంగద కొరకూటి గోవిందు రాజులు, కాల్వ వాగేష్, భరణి, వెంకటరమణ, లక్ష్మీనారాయణ, ఆలయ పూజారి స్వామి, భజన బృందం, యూత్, కార్యవర్గ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



జ్యోతుల ప్రదర్శనలో ఆలయ కమిటీ నిర్వాహకులు

నిధుల కొరతతోనే పెన్షన్ ఆలస్యం

కడప అర్బన్ : వైసిపి ప్రభుత్వం నిధులు పక్కదారి పట్టించడం వల్ల పెన్షన్ ఆలస్యం అవుతూ ఉందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధులు కొరతే కారణం గాని, ఎన్నికల కమిషన్, తెలుగుదేశం పార్టీ కాదని తెలిపారు. నిధులను సొంత కాంట్రాక్టర్లకు దోచి పెట్టి పెన్షన్ సొమ్ము ఖజానాలో లేకుండా ఖాళీ చేశారని పేర్కొన్నారు. పెన్షన్‌ల పంపిణీకి టిడిపి అడ్డుకుంటోందని వైసిపి నేతలు ప్రచారం చేయడం సిగ్గుచేటని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదన్నారు. ఖజానాలో నిధులు లేకనే కదా అని పేర్కొన్నారు. 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం చేతకాక లబ్ధిదారులకు టిడిపి అడ్డుకుందని తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గమని తెలిపారు. జగన్‌రెడ్డి స్వార్ధ రాజకీయం వల్లే పింఛదారులు, వాలంటీర్లు నష్టపోతున్నారని పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ. 4వేలు పింఛన్ అందిస్తామని తెలిపారు. సకాలంలో ఇళ్ల వద్దనే పంపిణీ చేయకపోతే సిఎస్ జవహార్ రెడ్డి, సెర్ప్ సిఇఒ మురళీధర్ రెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పెన్షన్ పంపిణీ చేయలేక తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి జగన్ ఎన్నికల కమిషన్, నిమ్మగడ్డ రమేష్ కుమార్, టిడిపి పైన దుష్ప్రచారం చేయిస్తున్నారని తెలిపారు. వాలంటీర్లను ప్రజా సేవకులుగా కాక జగన్ తన పార్టీ కార్యకర్తల్లా దుర్వినియోగ పరిచినందునే ఎన్నికల కమిషన్ వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా పెట్టిందని పేర్కొన్నారు. వైసిపి కార్యక్రమాల్లో పాల్గొనకుండా ప్రజాసేవ మాత్రమే చేసే వాలంటీర్లను రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు. ఫించన్ల పంపిణీ సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే చేయాలని పేర్కొన్నారు.

వైవీయూ రిటైర్డ్ ఉద్యోగి మృతికి సంతాపం

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం రవాణా విభాగ విశ్రాంత ఉద్యోగి డ్రైవర్ టి.వెంకటయ్య ఆకస్మిక మరణం కారణంగా యోగి వేమన విశ్వవిద్యాలయంలోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో సోమవారం సంతాప సభ నిర్వహించారు. వెంకటయ్య చిత్రపటానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వై.పి. వెంకట సుబ్బయ్య, వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఐదేళ్లలోనే ప్రజా వ్యతిరేకత : టిడిపి

కడప అర్బన్ : 30 ఏళ్లు తానే ముఖ్యమంత్రి అని చెప్పుకున్న వై.ఎస్. జగన మోహన్‌రెడ్డికి ఐదేళ్లలోనేప్రజా వ్యతిరేకత మూటకట్టుకున్నారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు పేర్కొన్నారు. సోమవారం 28వ డివిజన్ గాజులపల్లిలోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి రూ.16,000 కోట్ల అప్పు, ఏడాదికి హైదరాబాద్ ఆదాయం రూ. 60 వేల కోట్లు లోటు బడ్జెట్‌లో ఆంధ్ర ప్రజలు ఆదాయం కోల్పోయారని చెప్పారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఆయన తర్వాత ప్రజలకు మౌలిక సదుపాయాలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, ఉద్యోగులకు క్రమం తప్పకుండా నెలసరిజీతాలు చెల్లింపు, వృద్ధులకు పెన్షన్ పథకం ఆటంకం కలు గకుండా చెల్లింపు చేసేవారని తెలిపారు. పన్నుల భారం ప్రజలపై మోపకుండా ఆదాయ వనరులు సృష్టిస్తూ పాలన చేశారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇసుక, మద్యం అమ్మకాలు, సిమెంట్, విద్యుత్, బస్ ఛార్జీలు చెత్త పన్ను ఇంటిపన్ను, భూముల రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపుల పెంపు ఇలా అన్నిరకాలు పెంచడం వల్ల కోట్ల రూపాయల ఆదాయం రాష్ట్రానికి వచ్చిందని చెప్పారు.

పోలీస్ యాక్ట్ అమలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఈనెల 1 నుంచి 30 వరకు కడప పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని కడప డిఎస్పి షరీఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలంటే 24 గంటల ముందు లిఖితపూర్వకంగా పోలీసు వారికి అర్జి ఇచ్చి ముందస్తు అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. అలా కాని పక్షంలో చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని తెలిపారు.

ఫాదర్ బాలరాజుకు సన్మానం

ప్రజాశక్తి కడప అర్బన్

కతోలిక మేత్రాసన విజి (వికర్ జనరల్) రెవరెండ్ ఫాదర్ బాలరాజు నియామకం ద్వారా సువార్త సేవలు మరింత విస్తరిస్తాయని శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మేత్రాసన నూతన విజిగా నిమితులైన ఫాదర్ బాలరాజుకు ఎంపిఎస్ఎస్ఎస్ వారి కార్యాలయంలో గౌరవ పూర్వకంగా ఆయనను కలసి శాలువా, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలరాజు మాట్లాడుతూ కడప అపోస్తులిక పాలన అధికారి మోస్ట్ రెవరెండ్ డాక్టర్ బిషప్ గాలి బాలి తండ్రి తనను మేత్రాసన విజిగా నియమించినందుకు కృతజ్ఞత తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన విధిని సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాంతి సేవా సొసైటీ కార్యదర్శి అయ్యరి మునేయ్య, ఏలూరి ప్రభుదాస్ పాల్గొన్నారు.

పొలాలకు నిప్పు పెట్టిన ఆకతాయిలు

- విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-చెన్నూరు

మండలంలోని చినమాచుపల్లె గ్రామ పొలాలలో నూర్పుళ్లు అనంతరం వదిలేసిన సొప్పుకు కొందరు ఆకతాయిలు అగ్గిపెట్టడం వల్ల మంటలు చెలరేగి 33 కెవి లైన్ల కింద ఉన్న వైర్లకు అంటున్నాయి. మంటలు చుట్టుపక్కల వ్యాపించి 33 కెవి ఇన్సులేటర్లు అన్నీ పగిలిపోయాయని ట్రాన్స్‌కో ఎఇ రామలింగారెడ్డి పేర్కొన్నారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 10 గంటలకు చిన్నమాచుపల్లె పరిధిలోని పంట పొలాల్లో కొంతమంది ఆకతాయిలు అగ్గిపెట్టడంతో పంట పొలాల్లోని చుట్టుపక్కల మంటలు చెలరేగి అక్కడే ఉన్న 33 విద్యుత్ లైన్లకు, విద్యుత్ తీగలకు వ్యాపించాయని చెప్పారు. ఈ సమయంలో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. తమకు విషయం తెలియగానే తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసి కాలిపోయిన తీగలను సరి చేయడంతో పాటు విద్యుత్తు సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మరమ్మతుల చేశామన్నారు.



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో ఎఇ రామలింగారెడ్డి

రంజాన్ వేళలు



ఇఫ్తార్	షహారీ
మంగళవారం (సా)	బుధవారం (ఉ)
6.31	4.55



ఎల్లమ్మ విగ్రహం వద్ద భూపేష్‌రెడ్డి, సర్పంచ్ గురుఈశ్వర్

ఘనంగా గండికోట ఎల్లమ్మ జాతర

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

గండికోట ఎస్సార్టీ ఎల్లమ్మ జాతర ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. గండికోట గ్రామానికి చెందిన వారు రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా ఈ జాతరకు తప్పకుండా హాజరవుతారు. భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సోమవారం ఉదయం గండికోట ఎస్సార్టీ ఎల్లమ్మను టిడిపి ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గండికోట సర్పంచ్ కమాటి గురుఈశ్వర్, కిరణ్ రాయల్, హరి రాయల్, ప్రసాద్, వినోద్, గురుస్వామి, దామోదర్, రవి, మునిశేఖర్, చంద్రప్రతాప్, వెంకటకృష్ణయ్య, ప్రసాద్, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి వైసిపి కరపత్రం వివరిస్తున్న వీరశివారెడ్డి

ఎన్నికల ప్రచారంలో వైసిపి నేతలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలో వైసిపి నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్, వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసిపి మండల ఎన్నికల పరిశీలకుడు వీరశివారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని సుంకేసుల, తెలికి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశివారెడ్డి మాట్లాడుతూ అవ్వాతాతలకు వారి ఇంటి వద్దకే వచ్చి వాలంటీర్లు ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ డబ్బు అందజేసేవారన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించి మంచి పరిపాలన చేశారని సీఎం వైఎస్ జగన్‌ను కొనియాడారు. మళ్లీ అలాంటి పరిపాలన రావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు బ్రహ్మానందరెడ్డి, శివారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మోహన్‌రెడ్డి, బాబురెడ్డి, నారాయణరెడ్డి, అనిల్, చంద్రమౌళి పాల్గొన్నారు.



పుట్టా సమక్షంలో టిడిపిలో చేరుతున్న వేమారెడ్డి, అనుచరులు

రాజోలి ఆనకట్టను నిర్మించి తీరుతాం

ప్రజాశక్తి - చాపాడు

శాసనసభ ఎన్నికల్లో గెలవగానే మైదుకూరు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం అయిన రాజోలి ఆనకట్ట నిర్మాణం చేపట్టి తీరతామని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. సోమవారం సింగిల్ విండో చైర్మన్ పాలగిరి వేమారెడ్డి, పెద్దగురువలూరు సర్పంచ్ రాజేష్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, వీరారెడ్డి ఆధ్వర్యంలో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో పలువురు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ టిడిపికి ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రజాదరణ ఉన్న వేమారెడ్డి వంటి నాయకులు పార్టీలోకి రావడం శుభపరిణామమన్నారు. ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి అయిన తనను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లోత్తా, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుబ్బరాయుడు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ డి.గురివిరెడ్డి, వైసి సుబ్బారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు మేకల బాబు, గోవింద రెడ్డి, టిడిపి నాయకులు మునిశేఖర్ రెడ్డి, సిద్ధారెడ్డి, ప్రభాకర్, వెంకట రమణారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



భూపేష్‌రెడ్డిని కలిసిన వేంపల్లె యువ నాయకులు

భూపేష్‌రెడ్డిని కలిసిన యువత

ప్రజాశక్తి - వేంపల్లె

జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న కడప టిడిపి పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని వేంపల్లె టిడిపి యువ నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. వేంపల్లెకు చెందిన యాసిన్, సురేంద్ర, గంగాధర్, వేణుగోపాల్ కలిశారు. పార్లమెంటు అభ్యర్థిగా ఎంపికైనందుకు వారు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం ప్రతి యువకుడు కష్టపడి పనిచేయాలని భూపేష్‌రెడ్డి చెప్పినట్లు వారు తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్య కూడా తీరుతుందని చెప్పారన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - వేంపల్లె

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి చేస్తున్న మత రాజకీయాలను తిప్పి కొట్టడానికి ప్రజలంతా సన్నద్ధం కావాలని సిపిఎం ఏరియా కార్యదర్శి వెంకట రాముడు, పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి కోరారు. వేంపల్లెలో సోమవారం సాయంత్రం ప్రతిపక్ష పార్టీ నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రైతులకు, కార్మికులు, ఉద్యోగస్తులు అన్ని వర్గాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ప్రజలంతా ఇండియా వేదిక అభ్యర్థులను అఖండమైన మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజకీయ అత్యవసర పరిస్థితి ఏర్పడిందన్నారు. బిజెపిని ఓడించకపోతే దేశం కార్పొరేట్ కంపెనీల చేతిలోకి వెళ్లిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలంతా అప్రమత్తంగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని ఓడించి ఇండియా వేదిక అధికారంలోకి తీసుకురావాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమర్, ఉత్తమ, సిపిఐ నాయకులు బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ పులివెందుల ఏరియా ఇన్‌ఛార్జి శ్రీనివాసులురెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అధికారంలోకొస్తే 9 గ్యారంటీలు అమలు



మాట్లాడుతున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 9 గ్యారంటీలను అమలు చేస్తామని పిసిసి మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి నజీర్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడారు. 5గ్యారంటీలతో కర్నాటకలో, 6 గ్యారంటీలతో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చిందన్నారు. అలాగే 9 గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతుతో ఆంధ్రలోనూ అధికారంలోకి రాబోతోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతిపేదింటి మహిళకు నెలకు రూ.8,333, రైతులకు రూ.2లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ, కనీస మద్దతు ధర, ప్రత్యేకహోదా అమలు, గృహ నిర్మాణానికి రూ.5లక్షలు, కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య, వృద్ధులు, వితంతువులకు రూ.4వేలు, విభిన్నప్రతిభావంతులకు రూ.6వేలు పింఛన్, ఉపాధి హామీ పథకం, 2 లక్షల 25వేల మంది యువతకు ఉపాధి పథకాలను అమలు చేస్తామన్నారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపి పొత్తుకోసం టిడిపి, జనసేన ప్రత్యక్షంగా పాకులాడితే, వైసిపి పరోక్షంగా పాకులాడిందన్నారు. పార్లమెంట్‌లో ప్రతి ప్రజావ్యతిరేక బిల్లుకు వైసిపి మద్దతు పలికిందని వివరించారు. మూడు పార్టీలలో ఎవరికి ఓటేసిన బిజెపి వేసినట్లే అన్నారు. విజ్ఞులైన ప్రజలు రాష్ట్రాభివృద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస పార్టీకి మద్దతిచ్చి గెలిపించాలని తులసిరెడ్డి కోరారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జిలానీబాషా మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల కాలంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో పార్టీ సమన్వయ కర్త సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొన్నారు.

పింఛన్లు ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలి

వేంపల్లె : వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, విభిన్నప్రతిభావంతులకు ఇచ్చే పింఛన్లు సచివాలయ సిబ్బంది ఇంటికే వెళ్లి పంపణీ చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి సూచించారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారులు సచివాలయం వద్దకు వచ్చి తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరికాదన్నారు. ఒక్కో సచివాలయ సిబ్బంది 49 మంది లబ్ధిదారులకు వారి ఇంటి వద్దనే పంపిణీ చేస్తే సరిపోతుందని సూచించారు. బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో పడేలా చేయవచ్చు అన్నారు. కాంగ్రెస్‌కు ఈడి డిమాండ్ నోటీసు ఇవ్వడం దుర్మార్గమన్నారు. నరేంద్ర మోడీకి ఓటమి భయం పట్టుకుందని తెలిపారు. అక్రమ మార్గాల ద్వారా మళ్లీ అధికారంలోకి రావాలని మోడీ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెసుతో సహ ప్రత్యర్థి పార్టీల ఆర్థిక మూలాలను దెబ్బ తీసి ప్రచార కార్యక్రమాలు చేసుకోకుండా కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. ఇందుకు ఆదాయ పన్ను శాఖను మోడీ ఉపయోగిస్తున్ననట్లు చెప్పారు. ఇటీవల ఈడి కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాల్లో రూ.270 కోట్లు స్తంభింపజేయడమే కాకుండా అందులో నుండి రూ.135 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అంతటితో ఆగక రూ.1823 కోట్లు ఫెనాల్టీ, వడ్డీ చెల్లించమని డిమాండ్ నోటీసులు ఇవ్వడం శోచనీయమన్నారు. అది చాలక మళ్లీ రూ.1,744 కోట్లు డిమాండ్ నోటీసు ఇవ్వడం దుర్మార్గమన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలంటే రాబోవు ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని తులసిరెడ్డి ప్రజలను కోరారు.

ఎమ్మెల్యే అక్రమాస్తుల విలువ రూ.వెయ్యి కోట్లు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రజాగళం రోడ్ షోకు విపరీతమైన ప్రజాస్పందన లభించిందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మిట్టమధ్యాహ్నం మండుటెండలో 2 గంటలపాటు ప్రజాగళం రోడ్ షోలో ఉన్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తన గౌరవాన్ని పెంచేందుకు ఎన్నికల ప్రచారానికి వచ్చిన చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్ షో జయప్రదం అయినందుకు రాచముల్లుకు ముల్లు కుచ్చుకున్నట్లు అయిందన్నారు. మట్కా, గుట్కా ఏజెన్సీలకు ఎమ్మెల్యే బావమరిది బంగారురెడ్డిని డీలర్‌గా పెట్టి వ్యవహారం నడిపిస్తున్న రాచమల్లుకు ఇది తగునా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అక్రమ మార్గాలతో సంపాదించిన ఆస్తి రూ.1000 కోట్లకు పైగా ఉంటుందన్నారు. వైసిపి నిర్వహించిన మినీ సిద్ధం సభకు జిల్లావ్యాప్తంగా వచ్చారని, ప్రజాగళం సభకు ఒక స్థానిక ప్రజలు మాత్రమే వచ్చి చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టారన్నారు. సిద్ధం సభలాగా మాది



విలేకరులతో మాట్లాడుతున్న వరదరాజులరెడ్డి

సాయంత్రం పూట చల్లగా జరగలేదని, మండుటెండలో ప్రజలంతా నిలబడి చంద్రబాబుకు మద్దతు పలికారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా తెలుగుదేశం వైపు చూస్తున్నారని, చంద్రబాబును ముఖ్యమంత్రి చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, నాయకులు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, మున్నా, జనసేన నాయకులు సుంకర మురళి పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం



కవాతు నిర్వహిస్తున్న సాయుధ బలగాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాల్లో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించామని జమ్మలమడుగు అర్బన్ సిఐ కరుణాకర్ తెలిపారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలైన దానవులపాడు, సున్నపురాళ్ల పల్లి, పెద్ద దండ్లూరు, సిరిగేపల్లి గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. డిఎస్‌పి యస్వంత్ సూచన మేరకు జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని కేంద్రాల్లో కవాతు, అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బారావు, కానిస్టేబుల్స్, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో అర్హులందరికీ లబ్ధి

- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ లబ్ధి చేకూరిందని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభునగర్, మఠం టౌన్, పాతూరు, కొత్తూరు గ్రామాల్లో సోమవారం వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రజలను కోరారు. ఐదేళ్ల పాలనలో జగనన్న ప్రభుత్వం అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా ఎస్.రఘురామిరెడ్డిని గెలిపించాలని అవినాష్‌రెడ్డి కోరారు. విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి జగనన్న ప్రభు త్వంలో లబ్ధి చేకూరుందన్నారు. అవినీతికి తావు లేకుండా కులమత వర్గ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందు తున్నా యని తెలిపారు. ప్రజల సంక్షేమం అభ్యున్నత ధ్యేయంగా ముఖ్య మంత్రి పని చేశారన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు వైసిపిపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, జెడ్పిటిసి ముత్యాల రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి,



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, నాయకులు

మన్యం శంకర్‌రెడ్డి, నేలటూరు సుబ్బారెడ్డి, సోమిరెడ్డిపల్లె సర్పంచ్ ఎత్తపు సుదర్శన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సోమిరెడ్డిపల్లి ఎంపీటీసీ ఎల్లటూరు ఈశ్వర్‌రెడ్డి, ఉమాపతి, భాస్కర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీకి డబ్బులేక టిడిపిపై బురద



మాట్లాడుతున్న బీటెక్ రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఒకటవ తేదీ పంచే పింఛన్లకు డబ్బు లేక వైసిపి నాయకులు టిడిపి అధినేత చంద్రబాబుపై బురదజల్లుతున్నారని పులివెందుల టిడిపి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషనర్లకు వాలంటీర్ల మీద ఫిర్యాదు చేయడం వల్లనే పింఛన్ డబ్బులు పంచలేక పోతున్నామని తప్పుడు ఆరోపణలు చేయడం వైసిపి నాయకులు మాను కోవాలన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి రాదని తెలిసి ప్రభుత్వం వద్ద ఉన్న వేల కోట్ల డబ్బు అంతా సొంత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి, ఖజానా ఖాళీ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చినప్పుడే వాలంటీర్లను పక్కన పెట్టిన విషయం ప్రజలందరికీ తెలుసునని అన్నారు. డబ్బు ఉంటే సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయించాలన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే ఆంక్షలు లేకుండా రూ.4000 పింఛన్ ఇస్తారన్నారు. దళితుల ద్రోహి ముఖ్యమంత్రి జగన్ అని ఎమ్మార్పీఎస్ నాయకులు కెవన్ రాజు, చిన్న సుబ్బయ్య, మాతయ్య, లక్ష్మీదేవి పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ సంపూర్ణ మద్దతు కూటమికే ఇస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటికి నిధులు కేటాయించకపోవడం చాలా దారు ణమన్నారు. చంద్రబాబుతోనే ఎబిసిడి వర్గీకరణ సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులు కూటమికే మద్దతు పలకాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు ఓబుల్‌రెడ్డి యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని విధాలా ఆదుకుంటాం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల నియోజకవర్గంలో వేర్వేరు ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సోమవారం లింగాల మండల వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. లింగాల మండలం లోపటనూతల గ్రామంలో ఆదివారం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సాగర్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం యుసిఐఎల్ మార్గంలో అనుమానాస్పద స్థితిలో చనిపోయిన నాగూరు మహమ్మద్ రసూల్ కుటుంబాన్ని కూడా ఆయన పరామర్శించారు. వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు వైసిపి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న అభిషేక్‌రెడ్డి



వైసిపిలో చేరిన గంజికుంట కుటుంబం

వైసిపిలో పలు కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు మాజీ కౌన్సిలర్ గంజికుంట రామలక్షుమ్మ, గంజికుంట ఇందిర, గంజికుంట చంద్రగోవిందు, గంజికుంట బాల గోవిందు వారి అనుచరులు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ జమ్మలమడుగులో వైసిపి రెండవసారి గెలుస్తుందన్నారు. ప్రజలు వైసిపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో హార్టికల్చర్ చైర్మన్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, హస్తకళల చైర్మన్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వేల్పుల శివమ్మ, ముల్లా జానీ, పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, బడిగింజల చంద్రమౌళి, నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుంచి చిన్న సింగనపల్లెలో విగ్రహ ప్రతిష్ఠాపన

ప్రజాశక్తి - దువ్వూరు

మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామంలో బుధవారం నుంచి మూడు రోజులపాటు శ్రీ పోతురాజు, శ్రీ మల్లెలమ్మ తల్లి, సహితశ్రీ శ్రీ భైరవ కొండయ్య స్వామి విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా రోజుల్లో పలు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. శుక్రవారం అన్నదానం ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు. విజయవంతం చేయాలని వారు ప్రజలను కోరారు.

టిడిపి నాయకులు కుట్రలు మానుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి నెల 1న ఉదయం 5 గంటలకు తలుపు తట్టి అవ్వాతాతలకు పింఛన్ అందిస్తున్న వాలంటర్ల వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం టిడిపి నాయకులు మానుకోవాలని మండల వైసిపి నాయకులు మాధవరెడ్డి సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ టిడిపి కోవర్ట్ అయిన నిమ్మగడ్డ రమేష్‌ను అడ్డు పెట్టుకుని హైకోర్టు, తర్వాల ఎలక్షన్ కమిషనర్ దగ్గరికి వెళ్లి మరి అడుపడడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో మీ పాలనలో పింఛన్ కోసం రోజుల తరబడి వేచి చూసే కాలంపోయి సంతోషంగా ఉన్నారన్నారు. ఈ సమయంలో మీ వక్ర బుద్ధి బయట పడిందన్నారు. వాలంటీర్ వ్యవస్థ నుంచి సచివాలయం సిబ్బంది పింఛన్ పంపకానికి సమాయత్తం కావడానికి కొంత సమయం తీసుకొంటుందని, కనీస జ్ఞానంలేని వారు టిడిపిలో ఉన్నారన్నారు. మీరు హైకోర్టును అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష పార్టీని నడుపుతున్నందుకు సిగ్గుపడాలన్నారు. ఖజానాలో డబ్బు ఉండేది లేనిది కూడా తెలియకుండా మాట్లాడడం మంచిది కాదన్నారు. మార్చి 31 ఆర్థిక సంవత్సరం ముగింపు, ఏప్రిల్ 1న సెలవు అని కూడా తెలియదా అని హితవు పలికారు.



మాట్లాడుతున్న పుత్తా లక్ష్మిరెడ్డి

షరతులతో చెక్ బుక్‌లను జారీ చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అధికారులు చెక్కు బుక్కులను ఖాతాదారులకు జారీ చేసే సమయంలో షరతులతో కూడిన ఒప్పందం కుదుర్చుకున్నాక జారీ చేయాలని ప్రజాపక్షం అధ్యక్షులు అడ్వకేట్ పుత్తా లక్ష్మిరెడ్డి కోరారు. ఆ మేరకు ఆయన తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో చాలా మంది ఖాతాదారులు ఎస్‌బిఐనే ప్రామాణికంగా తీసుకొని తమ ఖాతాలను నమోదు చేసుకుంటారన్నారు. ఖాతాదారులు వెయ్యి, రెండువేలు డిపాజిట్ చేసుకొని ఖాతాదారుడని ఆర్థిక స్థోమతను బట్టి గాని అతను ఎప్పటి నుండి లావాదేవీలు జరుపుతున్నాడనే నిమిత్తం లేకుండా బ్యాంకు అధికారులు ఖాతాదారునికి ఏకంగా చెక్కు బుక్కులనే ఇస్తున్నాయన్నారు. సదరు ఖాతాదారుడు సమాజంలోని వ్యక్తులను కొంత మందిని మోసం చేయాలనే ఉద్దేశంతో చెక్కు ఇచ్చి రూ.లక్ష, రూ.2లక్షలు అప్పుగా తీసుకుంటున్నారని వివరించారు. సదరు చెక్కులు బౌన్స్ కావడంతో బాధితుడు కోర్టులో కేసులు దాఖలు చేస్తారన్నారు. ఎక్కువ భాగం ప్రభుత్వ ఉద్యోగులపైన, ఇతరులపై ఫైనాన్స్ సంస్థలు వేసే కేసులు అనేది పరిశీలించాల్సిన అంశం అన్నారు. నేడు దేశంలో అనేక లక్షల కేసులు ఉన్నాయన్నారు. ఇలాంటి కేసులతో కోర్టులపై విపరీతమైన పనిభారం పడుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ఆర్బీఐ గవర్నర్ ఈ విషయాలను పరిశీలించి ఖాతాదారులకు చెక్కులు జారీ విషయంలో షరతులు రూపొందిస్తే కోర్టులపై ఎన్ఐ చట్టం కేసులు తగ్గి కోర్టులపైన పనిభారం తగ్గే అవకాశం ఉంటుందని ఆయన సూచించారు.



రాజీనామా లేఖలతో వాలంటీర్లు

పలువురు వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 27వ వార్డుకు సంబంధించిన 29వ సచివాలయంలోని 25 మంది వార్డు వాలంటీర్లు తమ విధులకు సోమవారం స్వచ్ఛందంగా రాజీ నామాలు చేశారు. ఈ లేఖలను వార్డు అడ్మిన్ కార్యదర్శికి అందజేశారు. ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో వార్డు వాలంటీర్లను విధులకు దూరంగా పెట్టిన అంశాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామాలు చేశారు. సిఎం జగన్ పాలనను ప్రజలకు వివరిస్తూ మరోమారు సిఎంగా జగన్ మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డిని గెలిపిం చేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.